بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ      وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 30.01.2015 (Telugu)

**జమాఅత్ సభ్యుల సామర్థ్యముల ప్రకారము వారి ప్రమాణములను గొప్ప స్థాయికి చేర్చుటకు జీవితార్పితులు, ప్రత్యేకముగా మురబ్బీలు చాలా అత్యంత కీలకమైన పాత్ర పోషించగలరు. ఇదే విధముగా హెూదాదారులున్నారు. వీరి సామర్థ్యములు, తెలివి తేటలు మా కంటే ఉత్తమముగా యున్నవని జమాఅత్ సభ్యులు వీరిని హెూదాదారులుగా ఎన్నుకొనెదరు.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 30.01.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇట్లు నుడివెను. لا یکلف اللہ نفسا الا وسعھا అనగా అల్లాహ్ ఎవరిపై అతని శక్తికి మించిన భారము మోపడు. మానవ శక్తికి మించిన, అతని సామర్థ్యములు, స్థోమతను మించిన ఆజ్ఞ అల్లాహ్ ఇవ్వడని స్పష్టము చేసెను. మానవ శక్తికి మించని విధముగా ఆదేశములు అల్లాహ్ తరపున వచ్చినప్పుడు వాటిని అమలు చేయుట కూడ మానవుని కర్తవ్యము. ఈ ఆజ్ఞను అమలు చేయుట నా శక్తికి మించినదని ఒక స్వచ్ఛమైన విశ్వాసి అనలేడు. అల్లాహ్ ఉనికిపై నమ్మకమున్నచో అతని ఆజ్ఞలన్ని మన స్థోమత ప్రకారమే యున్నవని మనము విశ్వసించుట తప్పనిసరి. మనము ఈ బోధనలను ఆచరించుటకు ప్రయత్నము చేయవలెను. ఇదొక ఆజ్ఞ దీనిని పాటించి దీనిలో ఉత్తమోత్తమ స్థాయిని పొందవలెను, లేనిచో మీరు శిక్ష అనుభవించాల్సి వచ్చునని అల్లాహ్ ఆదేశించక పోవడం ఇస్లాం మనోహర బోధన. మీ సామర్థ్యముల ప్రకారము ప్రతి ఆదేశమును పాటించుట తప్పని సరి అని అనెను. మనము మానవుని స్వభావమును, మానవ స్థితిని పరిశీలించినచో మానవుని స్థితి విభిన్నమని మనకు తెలియును. అతని మెదడు, అతని భౌతీక స్థితి, అతని విద్యా, వివేకము మొ॥ విభిన్నముగా నున్నవి.

మానవుని బలహీనతలు, అతని స్థితి, అతని అవసరాలను దృష్టియందుంచుకొని తన ఆదేశములలో వెసులుబాటు కల్పించెను. అనగా అతి తక్కువ ప్రమాణములున్నవి, అత్యంత గొప్ప ప్రమాణములు కూడ యున్నవి. ఇటువంటి వెసులుబాటు యున్నందున మీరు నా ఆదేశములను నిజాయితిగా పాటించమని అల్లాహ్ ఆదేశించును. మానవుని స్వభావమును దృష్టియందుంచుకొని ఇవ్వబడిన ఇస్లాం అందమైన బోధన ఇది. ఓ అల్లాహ్ నీవు నా స్వభావమును ఇట్లు చేసి, నా స్థితిని ఈ విధముగా సిద్ధము చేసినావు, కాని ఈ ఆదేశములు నాకు అనుగుణముగా లేవని విమర్శించే అవకాశము ఎవరికి ఇవ్వలేదు. నీ ఆదేశములని పాటించి ఉత్తమోత్తమ ప్రమాణములను అందుకోవాలని ఆజ్ఞాపించుచున్నావు. కాని నా భౌతిక స్థితిని బట్టి నేను వాటిని పాటించి ఆ ప్రమాణమును అందుకోలేను. నా వివేక స్థితి లేదా నా బలహీనతలు ఈ

ప్రమాణములను పొందుటకు అటంకముగా యున్నవి. నేనెలా పాటించను. అందుకే అల్లాహ్ --- అనగా అని అన్ని సాకులను అంతము చేసెను. తమ ఆజ్ఞలను, తమ బోధనను తప్పక పాటించవలెనని అల్లాహ్ మానవున్ని బాధ్యుడిగా చేసెను. కాని దాని అతి క్రింది స్థాయి ప్రమాణమును పాటించి జవాబుదారి తనము నుండి తప్పించుకొనుటకు ప్రయత్నించకూడదని కూడ చెప్పెను. ప్రమాణములు ఇట్లు గలవు. మీ స్తితిని బట్టి మీరు తప్పక పాటించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. వివేకమునకు విరుద్ధమై ఆదేశములను పాటించవలెనని ఏ మానవుడు బలవంతము చేయబడలేదు. శక్తులను మించి, ఉత్సాహమును దాటి ఎటువంటి శాసనపర ఆదేశము మోపబడలేదు. لا يكلف الله نفسا الا وسعها సూక్తి ద్వారా పాటించలేని విధమైన ఆదేశములను అల్లాహ్ ఇవ్వడని స్పష్టమగును. తన సాంస్కృతము, సాహిత్యము, పరిశోధన, చట్టపరమైన శక్తి, క్రొత్త విషయములను చెప్పు శక్తి గర్వమును మానవునిపై ప్రదర్శించుటలకు అల్లాహ్ ప్రపంచములో ఏ ఆదేశము అవతరింపజేయలేదు. పొడుపు కథలు పంపడం మొదలు పెట్టి, కఠిన విషయములను ప్రస్తావించి గర్వమును మానవునిపై ప్రదర్శించుటకు కాదు. అవివేకి, బలహీన మానవుడు ఈ ఆదేశములను ఏ విధముగా పాటించునని గర్వపడుటకు అల్లాహ్ ఇష్టపడడు. ఇటువంటి అనవసర, వృధా పని చేయుటతో అల్లాహ్ పవిత్రుడు.

మానవునికి అల్లాహ్ ఇచ్చిన శక్తులు, అవయవముల మేరకు, అతని భరించు సామర్థ్యము, శక్తి ప్రకారము పాటించునని ఆశించెను. మన వలె తన వైభవమును స్థాపించుటకు అల్లాహ్ ఆజ్ఞాపించడు. తమ క్రింద పనిచేయుచున్న వారికి ఆజ్ఞలిచ్చి వారిని, బాధ పెట్టుటకు, అవమానపరచుటకు ప్రయత్నించే అధికారుల వలె అల్లాహ్ కాదు. అల్లాహ్ దయ తమ దాసులపై అంతము లేనిది. ఏ విషయములని పాటించవలెనని అల్లాహ్ ఆజ్ఞాపించినాడో వాటిని మానవుడు పాటించినచో అనంత ప్రతిపలమందించును. ప్రతి ఒక్కరితో అతని సామర్థ్యము మేరకు అమలును ఆశించును. అనంత ప్రతిఫలము నొసంగును. ఇంత గొప్ప కరుణించగల అల్లాహ్ విషయములను పాటించుటకు మానవుడు తన స్థోమత ప్రకారము కృషి చేయకూడదా? నిశ్చయముగా ఒక నిజమైన విశ్వాసి ఇందుకు ప్రయత్నించును, ప్రయత్నించవలెను.

ప్రాపంచిక విషయములలో మనము చూచెదము. ఇదే వివేకము, స్థితి ప్రకారము ఒకరు గొప్ప స్థాయి కార్యము చేయు శక్తి కలిగివుండును. ఆ సామర్థ్యము వలన అతడు ఎంతో ముందుకు వెళ్లిపోవును. ఒకరు మధ్యలో యుండిపోవును. మరొకరు వెనుకబడి యుండును. వృత్తిపరంగా మనము ఆలోచించినా ఒకరు ఒక వృత్తిలో చాలా ముందుకు వెళ్లిపోవును, మరొకరు మరో వృత్తిలో ముందుకు వెళ్లిపోవును. విద్యాపరంగా కూడ ఒకరి స్వభావము ఒక వైపు, మరొకరి స్వభావము మరో వైపు యుండును. స్వభావము వివిధ పనులు చేయుటకు, వాటిలో సఫలము పొందుటకు మార్గదర్శనము చేయును. ఏది ఏమైనప్పటికి మానవులందరు సమానము కాదు. అల్లాహ్ అలా పుట్టించలేదు, పరిస్థితులు కూడ సమానముగా వుంచలేవు. మానవుల సామర్థ్యములలో విభేదము యుండును. సమానముగా అవకాశములు ఇవ్వబడినను ఒకరు ముందుకు వెళ్లును, ఒకరు వెనుక యుండిపోవును. వివేకమే కాక ఇతర సామర్థ్యములు కూడ పాత్ర

పోషించును. ఇదే సరిస్థితి విశ్వాసములో కూడ యున్నది. బాహ్య రంగములలో అజరిగినట్లే విశ్వాసములో కూడ జరుగును. అల్లాహ్ ఆజ్ఞలను పాటించుటలో కూడ తమ తమ సామర్థ్యముల ప్రకారము ఒకరు ముందుకు వెళ్లిపోవును, ఒకరు వెనుక బడి యుండును. అందరు విశ్వసింతురని మనము ఆశించవచ్చును, కాని అందరి విశ్వాసము, ఆచరణ ప్రమాణము, స్థాయి సమానముండునని మనము ఆశించలేము. ప్రజలు ఎందుకు విశ్వసించడం లేదని, ఎందుకు తమ తమ ఫలితము చెడగొట్టుకుటున్నారని అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో నుడివెను. కాని అందరు హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్‌హు, హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్‌హు స్థాయి విశ్వాసలెందుకు కావడంలేదని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఆశించలేదు.

ఒక కథనము ఇట్లు గలదు. ఒక వ్యక్తి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ధకు వచ్చి ఇస్లాం గురించి అడిగెను. ఒక రోజు ఐదు నమాజుల చదువుట కర్తవ్యము. ఇది కాక మరేమైనా విధించబడినదా అని అతడు అడిగెను. కాదు, అదనంగా చదవదలచినచో చదవవచ్చునని వారినిరి. ఒక నెల రోజులు ఉపవాసముండుట కర్తవ్యమని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. ఇవి గాక మరే ఉపవాసములు విధించబడినవా అని అతడి ప్రశ్నించెను. అవును అదనపు ఉపవాసములు వుండదలచినచో వుండవచ్చునని వారినిరి. అనంతరం ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జకాత్‌ను ప్రస్తావించిరి. ఇది గాక మరే జకాత్ నాపై విధించబడినదా అని అతగి ప్రశ్నించెను. లేదు, కాని అదనముగా నీవు దానములు చేయదలచినచో చేయవచ్చును. అల్లాహ్ ప్రమాణము! ఇంతకంటే ఎక్కువ చేయను, ఇంత కంటే తక్కువ చేయనని అతడు వెళ్లిపోయెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతడు నిజము పలికినచో ఇతడు సఫలమైనాడని భావించుము. అతడు సఫలము పొందువాడు, స్వర్గములో ప్రవేశించువాడని శుభవార్త ఇచ్చిరి.

దీని ద్వారా మనకు తెలియనదు ఏమనగా ప్రతి ఒక్కరితో హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ అబూబకర్ (రజి) వంటి విశ్వాసమును ఆశించలేము.

జమాఅత్ సభ్యుల సామర్థ్యముల ప్రకారము వారి ప్రమాణములను గొప్ప స్థాయికి చేర్చుటకు జీవితార్పితులు, ప్రత్యేకముగా మురబ్బీలు చాలా అత్యంత కీలకమైన పాత్ర పోషించగలరు. ఇదే విధముగా హెూదాదారులున్నారు. వీరి సామర్థ్యములు, తెలివి తేటలు మా కంటే ఉత్తమముగా యున్నవని జమాఅత్ సభ్యులు వీరిని హెూదాదారులుగా ఎన్నుకొనెదరు.

ఈనాడు కూడ నమాజుల తర్వాత నేను రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివించెదను. ఒకరు గౌ॥ జనాన్ అలాన్ గారు 23 జనవరి 2015 తేదీన మృతి చెందిరి. اناللهوانااليهراجعون۔
మరొకరు గౌ॥ హబీబా మెక్సికో గారు 19 జనవరి 2015వ తేదీన మృతి చెందిరి. اناللهوانااليهراجعون۔
హుజూర్ వీరిద్దరి సద్గుణములను కూడ తెలిపిరి.

✡ ✡ ✡

---

Khulasa Khutba Juma Huzure Anwar 30 January 2015

*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*

From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab